బీఈడీ (స్పెషల్ ఎడ్యుకేషన్) చేసినవారికి ఉండే ఉద్యోగావకాశాల గురించి వివరించగలరు.
- శివప్రసాద్

స్పెషల్ ఎడ్యుకేషన్‌లో శిక్షణ పొందితే?

■ బీఈడీ (స్పెషల్ ఎడ్యుకేషన్) చేసినవారికి స్పెషల్ స్కూళ్లతోపాటు సాధారణ స్కూళ్లలో కూడా పరిమిత సంఖ్యలో టీచర్‌గా పనిచేసే అవకాశం ఉంది. వీటితోపాటు హోమ్ ట్యూటర్‌లు, స్పీచ్ థెరపిస్ట్‌లు, కౌన్సెలర్లు, కంటెంట్ రైటర్లు, ఎడ్యుటెక్ కన్సల్టెంట్‌లుగా పనిచేసే అవకాశం ఉంది. ఎంఈడీ/పీహెచ్‌డీ చేసి కళాశాలల్లో/ యూనివర్సిటీల్లో అధ్యాపకులుగా కూడా స్థిరపడొచ్చు. బీఈడీ (స్పెషల్ ఎడ్యుకేషన్) చేసినవారికి పాఠశాలలతోపాటు స్వచ్ఛంద సేవా సంస్థలు, కౌన్సెలింగ్ కేంద్రాలు, పబ్లిషింగ్ సంస్థల్లోనూ ఉద్యోగావకాశాలు ఉంటాయి.

- ప్రొ. బెల్లంకొండ రాజశేఖర్,
కెరియర్ కౌన్సెలర్

నోటిఫికేషన్స్

ప్రభుత్వ ఉద్యోగాలు

మైనింగ్ సర్దార్, ఎలక్ట్రీషియన్ పోస్టులు

ఝార్ఖండ్ రాష్ట్రం రాంచీలోని సెంట్రల్ కోల్‌ఫీల్డ్స్ లిమిటెడ్.. ఎస్సీ/ ఎస్టీ/ ఓబీసీ అభ్యర్థులకు స్పెషల్ రిక్రూట్‌మెంట్ డ్రైవ్ నిర్వహిస్తోంది. మొత్తం ఖాళీల సంఖ్య: 330.

★ మైనింగ్ సర్దార్: 77
★ ఎలక్ట్రీషియన్ (నాన్ ఎగ్జిక్యూటివ్) టెక్నీషియన్: 126
★ డిప్యూటీ సర్వేయర్: 20
★ అసిస్టెంట్ ఫోర్‌మాన్ టీ అండ్ ఎస్ (ఎలక్ట్రికల్): 107

అర్హత: పదో తరగతి, సంబంధిత విభాగంలో ఐటీఐ, డిప్లొమా.

వయసు: 19-04-2023 నాటికి 18 సంవత్సరాలు నిండి ఉండాలి.

ఎంపిక: కంప్యూటర్ బేస్డ్ టెస్ట్, సర్టిఫికెట్ వెరిఫికేషన్ ఆధారంగా.

ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 19-04-2023.

అడ్మిట్ కార్డ్ డౌన్‌లోడ్: 30-04-2023 నుంచి 04-05-2023 వరకు.

రాత పరీక్ష: 05-05-2023.

ఫలితాల ప్రకటన: 29-05-2023.

వెబ్‌సైట్: www.centralcoalfields.in/ind/index_h.php

డేటా ఎంట్రీ ఆపరేటర్, రేడియోగ్రాఫర్‌లు

న్యూదిల్లీలోని బ్రాడ్‌కాస్ట్ ఇంజినీరింగ్ కన్సల్టెంట్స్ ఇండియా లిమిటెడ్ (బేసిల్).. న్యూదిల్లీలోని ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఎయిమ్స్) కార్యాలయాల్లో ఒప్పంద ప్రాతిపదికన 155 పోస్టుల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.

★ డేటా ఎంట్రీ ఆపరేటర్: 50
★. పేషెంట్ కేర్ మేనేజర్: 10
★ పేషెంట్ కేర్ కోఆర్డినేటర్: 25
★ రేడియోగ్రాఫర్: 50
★ మెడికల్ ల్యాబ్ టెక్నాలజిస్ట్: 20

అర్హత: 12వ తరగతి, సంబంధిత విభాగంలో బీఎస్సీ, డిగ్రీ, పీజీతో పాటు పని అనుభవం.

ఎంపిక: స్కిల్ టెస్ట్, ఇంటర్వ్యూ/ ఇంటరాక్షన్ ఆధారంగా.

దరఖాస్తుకు చివరి తేదీ: 12.04.2023.

వెబ్‌సైట్: https://www.becil.com/

సీడ్యాక్, నోయిడాలో ప్రాజెక్ట్ ఇంజినీర్‌లు

యూపీ రాష్ట్రం నోయిడాలోని సెంటర్ ఫర్ డెవలప్‌మెంట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ కంప్యూటింగ్ (సీడ్యాక్).. కాంట్రాక్ట్ ప్రాతిపదికన 140 పోస్టుల భర్తీకి ఆన్‌లైన్ దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.

★ ప్రాజెక్ట్ మేనేజర్: 10
★ సీనియర్ ప్రాజెక్ట్ ఇంజినీర్: 30
★ ప్రాజెక్ట్ ఇంజినీర్: 100

అర్హత: సంబంధిత విభాగంలో బీఈ, బీటెక్, ఎంఈ, ఎంటెక్, ఎంసీఏతో పాటు పని అనుభవం.

పని ప్రదేశం: నోయిడా.

ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా.

ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్‌కు చివరి తేదీ: 12-04-2023.

వెబ్‌సైట్: https://careers.cdac.in/

ఇస్రో-హైదరాబాద్‌లో...

హైదరాబాద్‌లోని బాలానగర్‌కు చెందిన ఇండియన్ స్పేస్ రిసెర్చ్ ఆర్గనైజేషన్ (ఇస్రో) ఆధ్వర్యంలోని నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ 34 పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

పోస్టులు: జేఆర్ఎఫ్, ప్రాజెక్ట్ అసోసియేట్, ప్రాజెక్ట్‌సైంటిస్ట్ తదితరాలు.

విభాగాలు: జాతీయ హైడ్రాలజీ ప్రాజెక్ట్, భారతదేశ పర్యావరణ వ్యవస్థలు, బయోమాస్ పునరుద్ధరణ, బ్రేస్ గ్యాస్, బయోమాస్ తదితరాలు.

అర్హత: పోస్టును అనుసరించి సంబంధిత స్పెషలైజేషన్‌లో బీటెక్/ బీఈ/ బీఎస్సీ/ ఎంటెక్/ ఎంఈ/ ఎంఎస్సీ.

వయసు: 28-35 ఏళ్ల ఉండాలి.

ఎంపిక: స్క్రీనింగ్, షార్ట్‌లిస్టింగ్, ఇంటర్వ్యూ ఆధారంగా.

ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 07.04.2023.

వెబ్‌సైట్: www.nrsc.gov.in/Career_Apply

వాక్‌ఇన్

ఈసీఐఎల్-హైదరాబాద్‌లో 29 కొలువులు

హైదరాబాద్‌లోని భారత ప్రభుత్వరంగ సంస్థ అయిన ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (ఈసీఐఎల్) 29 పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

★ టెక్నికల్ ఆఫీసర్, అసిస్టెంట్ ప్రాజెక్ట్ ఇంజినీర్ పోస్టులు.

విభాగాలు: ఈసీఈ/ ఈటీసీ/ ఎలక్ట్రానిక్స్/ సీఎస్ఈ/ ఐటీ తదితరాలు.

అర్హత: సంబంధిత స్పెషలైజేషన్‌లో బీఈ/ బీటెక్/ బీఎస్సీ ఎంపీసీ/ డిప్లొమా.

అనుభవం: కనీసం ఏడాది పని అనుభవం ఉండాలి.

1. టెక్నికల్ ఆఫీసర్: నెలకు రూ.25000 చెల్లిస్తారు.
2. అసిస్టెంట్ ప్రాజెక్ట్ ఇంజినీర్: నెలకు రూ.24500 చెల్లిస్తారు.

ఎంపిక: ఇంటర్వ్యూలో మెరిట్ ఆధారంగా.

ఇంటర్వ్యూ వేదిక: CLDC, Nalanda Complex, Electronics Corporation of India Limited, TIFR Road, ECIL Post, Hyderabad 500062.

ఇంటర్వ్యూ తేదీ: 06, 07.04.2023.

ఇంటర్వ్యూ సమయం: ఉదయం 9- మధ్యాహ్నం 12 వరకు.

వెబ్‌సైట్: https://www.ecil.co.in/jobs.html



ఆస్ట్రేలియాలో... అడుగుపెడదామా!

ఆస్ట్రేలియా... విదేశాలకు వెళ్లేందుకు ప్రయత్నించే విద్యార్థులకు కాస్త సులభంగానే ఆ అవకాశం కల్పించే దేశం. ఇక్కడి చదువులకు అధిక మార్కెట్ విలువ ఉండటమే కాదు... మిగతా దేశాలతో పోలిస్తే స్టూడెంట్స్‌కు అదనపు సదుపాయాలున్నాయి. ఈ కంగారూల దేశంలో ఉన్నత విద్యకు సంబంధించిన ప్రత్యేకతలు, విశేషాలు... మనమూ చూసేద్దామా...

సిడ్నీ, మెల్‌బోర్న్, పెర్త్.. వంటి అందమైన నగరాలతో ఆస్ట్రేలియా విదేశాలనుంచి వచ్చే విద్యార్థులను ఆహ్వానిస్తోంది. టాప్ యూనివర్సిటీలు, ఉత్తమ విద్యాబోధన, రక్షణ వ్యవస్థతో ప్రపంచవ్యాప్తంగా చదువరులను ఆకర్షిస్తోంది. యూఎస్ఏ, యూకే తర్వాత అంతటి ప్రాధాన్యం ఉన్న 'స్టూడెంట్ డెస్టినేషన్'గా ఈ దేశం పేరు గాంచింది.

● ఇక్కడ యూనివర్సిటీ ఆఫ్ మెల్‌బోర్న్, యూనివర్సిటీ ఆఫ్ సిడ్నీ, యూఎన్ఎస్‌డబ్ల్యూ (యూనివర్సిటీ ఆఫ్ న్యూ సౌత్ వేల్స్), యూడబ్ల్యూఏ (యూనివర్సిటీ ఆఫ్ వెస్ట్రన్ ఆస్ట్రేలియా) వంటి అనేక ప్రముఖ విద్యాసంస్థలు ఉన్నాయి. అధికశాతం మంది విద్యార్థులు ఈ దేశంలో ఇంజినీరింగ్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, మెడిసిన్, బయోటెక్నాలజీ, హెల్త్ సైన్స్, అకౌంటింగ్, బిజినెస్ మేనేజ్‌మెంట్, స్పోర్ట్స్ సైన్స్, యానిమేషన్ వంటి కోర్సులు చదవడానికి వస్తుంటారు.

విద్యాసంస్థలు

ఆస్ట్రేలియాలో ప్రధానమైన యూనివర్సిటీలు 43 వరకూ ఉన్నాయి. వీటిలో 41 ప్రభుత్వ నిధులతో నడిచేవైతే 2 ప్రైవేటు యాజమాన్యాల ఆధ్వర్యంలో నడుస్తున్నాయి. మన దేశం నుంచి వెళ్లే విద్యార్థులు దాదాపుగా వీటిలోనే చేరుతుంటారు. ఇక్కడ ఉన్న టాప్ 8 యూనివర్సిటీలను జి-8 అంటారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న టాప్ 200 యూనివర్సిటీల జాబితాలో ఇవి కచ్చితంగా ఉంటాయి.

ఇన్‌టేక్స్

ఆస్ట్రేలియాలో ప్రధానంగా 3 ఇన్‌టేక్స్ ఉన్నాయి. వీటిలో ఫిబ్రవరిలో జరిగే ప్రవేశాలు ప్రధానమైనవి. ఈ సమయంలో దాదాపు అన్ని కోర్సులు, విద్యాసంస్థలు అందుబాటులో ఉంటాయి. దీనికి పోటీ ఎక్కువగా ఉండటం వల్ల వెళ్లడానికి కనీసం నాలుగైదు నెలల ముందు నుంచి ప్రక్రియ మొదలుపెట్టాలి. దీని తర్వాత జులైలో మరో ఇన్‌టేక్ ఉంటుంది. ఇది కూడా మేజర్ సీజన్. ఈ సమయానికి చాలావరకూ ప్రవేశాలు పూర్తవుతాయి. దీని తర్వాత నవంబర్‌లో మరో ఇన్‌టేక్ ఉంటుంది. అయితే ఇది మైనర్ సీజన్. కోర్సులు, విశ్వవిద్యాలయాలు అన్నీ అందుబాటులో ఉండవు.

వీసా ప్రక్రియ

● ఆస్ట్రేలియన్ వీసా ప్రక్రియ మొత్తం ఆన్‌లైన్‌లోనే జరుగుతుంది. ఇతర దేశాలతో పోలిస్తే ఇప్పుడు వీసా కూడా సులభంగానే ఇస్తున్నారు.

● వీసా అప్లికేషన్‌కు 652 ఆస్ట్రేలియన్ డాలర్లు (సుమారు రూ.36 వేలు - 37 వేలు) ఫీజు రూపంలో చెల్లించాల్సి ఉంటుంది.

● దరఖాస్తు చేసిన ఒక రోజు నుంచి ఒక నెలలోపు ఎప్పుడైనా వీసా రావొచ్చు.

నియమ నిబంధనలు

■ ఇక్కడి యూనివర్సిటీలో ప్రవేశాలకు దరఖాస్తు చేసేందుకు ఏదైనా ఆంగ్ల భాషా ప్రావీణ్య పరీక్షలో తగిన స్కోరు ఉండాలి. ఐఈఎల్‌టీఎస్, టోఫెల్, పీటీఈ... ఏదైనా సరిపోతుంది. నిర్దేశిత మార్కులు తప్పనిసరి.

■ కొన్ని ప్రధానమైన యూనివర్సిటీల్లో ఎంబీఏ ప్రోగ్రామ్‌కు దరఖాస్తు చేసిన అభ్యర్థులను మాత్రం జీమాట్ స్కోరు అడుగుతారు.

■ ఇవి, ఇతర డాక్యుమెంట్లతో దరఖాస్తు చేస్తే... 4 నుంచి 5 వారాల్లో విశ్వవిద్యాలయం నుంచి ఆఫర్ లెటర్ వస్తుంది. ఆ తర్వాత తదుపరి పనులు మొదలుపెట్టాలి.

■ ఆఫర్ లెటర్ అందుకున్న విద్యార్థులను ఒక ఏడాది ట్యూషన్ ఫీజు, ఒక ఏడాది ఖర్చుల డబ్బు నిల్వ చూపించాలి. తల్లిదండ్రుల ఆదాయ ధ్రువీకరణ పత్రాలు అవసరమవుతాయి.

■ నిబంధనల ప్రకారం ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలి.

■ పీజీ ప్రోగ్రామ్స్‌లో 4 సెమిస్టర్లు ఉంటాయి. అక్కడికి వెళ్లే ముందే ఒక సెమిస్టర్ ఫీజు చెల్లించాలి.

పని అనుమతి

మన దేశం నుంచి అధికశాతం మంది అక్కడకు పీజీ చేయడానికి వెళ్తుంటారు. అక్కడ రెండేళ్ల మాస్టర్ డిగ్రీ పూర్తిచేశాక తొలుత మూడేళ్లకు పని అనుమతి (వర్క్ పర్మిట్) దొరుకుతుంది. దాన్ని తర్వాత మరో రెండేళ్లపాటు పొడిగిస్తున్నారు. ఇతర దేశాలతో పోలిస్తే ఇది కాస్త ఎక్కువనే చెప్పాలి.

● అంటే చదువు రెండేళ్లు, పని ఐదేళ్లు... దాదాపు ఏడేళ్ల అక్కడ ఉండొచ్చు. ఈలోపు ఇంకేదైనా మాస్టర్ డిగ్రీకి దరఖాస్తు చేస్తే మరింత సులభంగా అనుమతులు లభిస్తాయి. చాలామంది విద్యార్థులు ఈ సమయంలోపే చక్కగా స్థిరపడుతున్నారు. ఆ తర్వాత పీఆర్ (పర్మినెంట్ రెసిడెన్స్) కోసం దరఖాస్తు చేయవచ్చు.

ఖర్చులు

మిగతా దేశాలతో పోలిస్తే ఆస్ట్రేలియాలో ట్యూషన్ ఫీజు కాస్త ఎక్కువే. రెండేళ్ల మాస్టర్ డిగ్రీ పూర్తి చేసేందుకు కనీసం రూ.25 లక్షల నుంచి రూ.50 లక్షల వరకూ అచ్చంగా ఫీజుకే వెచ్చించాలి. అక్కడ ఉండేందుకు, భోజనం, మిగతా అన్ని ఖర్చులకూ ఏడాదికి రూ.12 నుంచి రూ.13 లక్షల వరకూ అవసరం కావొచ్చనేది సాధారణ అంచనా. విద్యార్థుల జీవన విధానం, ఉండే ప్రాంతాన్ని బట్టి ఇది తగ్గొచ్చు, పెరగొచ్చు. అక్కడ స్టూడెంట్ అకడమిక్ మెరిట్‌ను బట్టి స్కాలర్‌షిప్ కూడా లభిస్తుంది. కనీసం 60 శాతం మార్కులు సాధించిన వారు ఉపకార వేతనాలకు దరఖాస్తు చేసుకునేందుకు అర్హులు. 65 శాతం మార్కులున్న వారికి 10 శాతం వరకూ, ఆపైన స్కోరు ఉన్న వారికి దాదాపు 25 నుంచి 30 శాతం వరకూ స్కాలర్‌షిప్ లభిస్తుంది.

– బి.రామ్‌కుమార్, కో-ఫౌండర్, ఐవీవై ఓవర్సీస్.

కంటెంట్ ఎడిటింగ్

సంస్థ: టెక్‌వూప్
స్టైపెండ్: నెలకు రూ. 4,000
దరఖాస్తు గడువు: ఏప్రిల్ 13
అర్హతలు: ఇంగ్లిష్ మాట్లాడటం, రాయడంలో నైపుణ్యం
☛ internshala.com/i/6622d9

ఫ్లట్టర్ డెవలప్‌మెంట్

సంస్థ: స్ప్రవుట్‌క్లాస్
స్టైపెండ్: నెలకు రూ. 15,000
దరఖాస్తు గడువు: ఏప్రిల్ 13
అర్హతలు: ఆండ్రాయిడ్, డార్ట్, ఫ్లైర్ బేస్, ఫ్లట్టర్, ఐఓఎస్, రెస్ట్ ఏపీఐ నైపుణ్యాలు
☛ internshala.com/i/8d001a

మార్కెటింగ్ అండ్ సేల్స్

సంస్థ: ఐఫోర్టిస్ కార్పొరేట్
స్టైపెండ్: నెలకు రూ. 2,000
దరఖాస్తు గడువు: ఏప్రిల్ 13
అర్హతలు: మార్కెటింగ్ అండ్ సేల్స్ నైపుణ్యం, ఆసక్తి ఉన్న విద్యార్థులు

తాజా ఇంటర్న్‌షిప్‌లు

వర్క్ ఫ్రమ్ హోమ్

☛ internshala.com/i/ff8ac8

యూఐ డిజైన్

సంస్థ: ఎజైల్ రిక్రూటెక్ ఎల్ఎల్పీ
స్టైపెండ్: నెలకు రూ. 4,000
దరఖాస్తు గడువు: ఏప్రిల్ 13
అర్హతలు: డిజైన్ థింకింగ్, ఫిగ్మా నైపుణ్యాలు
☛ internshala.com/i/0056d3

సెర్చ్ ఇంజిన్ ఆప్టిమైజేషన్

సంస్థ: తత్వ స్పా
స్టైపెండ్: నెలకు రూ. 13,000
దరఖాస్తు గడువు: ఏప్రిల్ 7
అర్హతలు: డిజిటల్ మార్కెటింగ్, సెర్చ్ ఇంజిన్ మార్కెటింగ్, సెర్చ్ ఇంజిన్ ఆప్టిమైజేషన్ నైపుణ్యాలు
☛ internshala.com/i/13d37c

ఈపీఎఫ్‌వోలో 2674 కొలువులు

కేంద్ర కార్మిక, ఉపాధి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ (ఈపీఎఫ్‌వో).. సోషల్ సెక్యూరిటీ అసిస్టెంట్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది. న్యూదిల్లీలోని ఈ సంస్థ దేశవ్యాప్తంగా ఉన్న ఖాళీలను ప్రాంతాల వారీ భర్తీ చేయనుంది. కంప్యూటర్ బేస్డ్ టెస్ట్, కంప్యూటర్ టైపింగ్ టెస్ట్, డాక్యుమెంట్ వెరిఫికేషన్, మెడికల్ ఎగ్జామినేషన్ ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేస్తారు.

సోషల్ సెక్యూరిటీ అసిస్టెంట్ (ఎస్ఎస్ఏ- గ్రూప్-సి) పోస్టులు దేశవ్యాప్తంగా 2674 ఉంటే.. ఆంధ్రప్రదేశ్ రీజియన్‌లో 39, తెలంగాణ రీజియన్‌లో 116 ఉన్నాయి. ఏదైనా బ్యాచిలర్ డిగ్రీ పాసై.. నిమిషానికి 35 ఇంగ్లిష్ పదాలు లేదా నిమిషానికి 30 హిందీ పదాలు కంప్యూటర్‌పైన టైప్ చేయగల నైపుణ్యం ఉన్న అభ్యర్థులు దరఖాస్తు చేయడానికి అర్హులు. డిగ్రీ చివరి ఏడాది పరీక్ష ఫలితాలు రానివారు దరఖాస్తు చేయడానికి అనర్హులు.

దరఖాస్తు గడువు తేదీ అయిన 26.04.2023 నాటికి అభ్యర్థుల వయసు 18 నుంచి 27 సంవత్సరాల మధ్య ఉండాలి. గరిష్ఠ వయసులో ఎస్సీ/ఎస్టీలకు ఐదేళ్లు, ఓబీసీ (ఎన్‌సీఎల్)లకు మూడేళ్లు, దివ్యాంగులకు పది నుంచి పదిహేను ఏళ్లు, ఎక్స్-సర్వీస్‌మెన్-జనరల్‌కు మూడేళ్లు, ఎక్స్-సర్వీస్‌మెన్-ఓబీసీ (ఎన్‌సీఎల్)లకు ఆరేళ్లు, ఎక్స్-సర్వీస్‌మెన్-ఎస్సీ/ ఎస్టీలకు ఎనిమిదేళ్లు, పీడబ్ల్యూడీ-జనరల్ అభ్యర్థులకు పదేళ్లు, పీడబ్ల్యూడీ-ఓబీసీ (ఎన్‌సీఎల్)లకు పదమూడేళ్లు, పీడబ్ల్యూడీ-ఎస్సీ/ఎస్టీలకు పదిహేనేళ్ల సడలింపు ఉంటుంది. వేతనశ్రేణి లెవెల్-5 కింద నెలకు రూ.29,200-92,300 వరకు ఉంటుంది. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ఇతర ప్రోత్సాహకాలనూ అందుకోవచ్చు.

రాత పరీక్ష: ప్రశ్నపత్రం ఆబ్జెక్టివ్ విధానంలో ఉంటుంది. 150 ప్రశ్నలకు 600 మార్కులు ఉంటాయి. జనరల్ ఆప్టిట్యూడ్ (30 ప్రశ్నలకు 120 మార్కులు), జనరల్ నాలెడ్జ్/ జనరల్ అవేర్‌నెస్ (30 ప్రశ్నలకు 120 మార్కులు), క్వాంటిటేటివ్ ఎబిలిటీ (30 ప్రశ్నలకు 120 మార్కులు), జనరల్ ఇంగ్లిష్ విత్ కాంప్రహెన్షన్ (50 ప్రశ్నలకు 200 మార్కులు), కంప్యూటర్ లిటరసీ (10 ప్రశ్నలకు 40 మార్కులు) అంశాల నుంచి ప్రశ్నలు అడుగుతారు. పరీక్ష వ్యవధి రెండున్నర గంటలు. ప్రతి ప్రశ్నకు 4 మార్కులు కేటాయించారు. నెగెటివ్ మార్కింగ్ ఉంటుంది. ప్రతి తప్పు సమాధానానికీ నాలుగోవంతు మార్కులను తగ్గిస్తారు. ఇంగ్లిష్ కాంప్రహెన్షన్ ఆబ్జెక్టివ్ విధానంలో ఉంటుంది. ఫేజ్-1లో కనీసార్హత మార్కులను ఈపీఎఫ్‌వో తర్వాత నిర్ణయిస్తుంది.

ప అంశాల నుంచి ?

ఇంగ్లిష్‌లో.. రీడింగ్ కాంప్రహెన్షన్, ఫిల్లర్స్ (డబుల్ ఫిల్లర్స్, మల్టిపుల్ సెంటెన్స్ ఫిల్లర్స్, సెంటెన్స్ ఫిల్లర్స్), క్లోజ్ టెస్ట్, ఫ్రేజ్ రీప్లేస్‌మెంట్, ఆడ్ సెంటెన్స్, పేరా జంబుల్స్, ఇన్‌ఫరెన్స్, సెంటెన్స్ కంప్లీషన్, కనెక్టర్స్, పేరాగ్రాఫ్ కన్‌క్లూజన్, ఫ్రేజల్ వెర్బ్ రిలేటెడ్ క్వశ్చన్స్, ఎర్రర్ డిటెక్షన్ క్వశ్చన్స్, వర్డ్ యూసేజ్, వొకాబ్ బేస్డ్ క్వశ్చన్స్ ఉంటాయి.

రీజనింగ్ ఎబిలిటీ/ జనరల్ ఆప్టిట్యూడ్‌లో: పజిల్స్, సీటింగ్ అరేంజ్‌మెంట్, డైరెక్షన్ సెన్స్, బ్లడ్ రిలేషన్, సిలాజిజం, ఆర్డర్ అండ్ ర్యాంకింగ్, కోడింగ్-డీకోడింగ్, మెషీన్ ఇన్‌పుట్-అవుట్‌పుట్, ఇన్ ఈక్వాలిటీస్, ఆల్ఫా న్యూమరిక్-సింబల్ సిరీస్, డేటా సఫీషియన్సీ, లాజికల్ రీజనింగ్ నుంచి ప్రశ్నలు ఉంటాయి.

న్యూమరికల్ ఆప్టిట్యూడ్: డేటా ఇంటర్‌ప్రెటేషన్, ఇన్ ఈక్వాలిటీస్, నంబర్ సిరీస్, అప్రాక్సిమేషన్ అండ్ సింప్లిఫికేషన్, డేటా సఫిషియెన్సీ, హెచ్‌సీఎఫ్ అండ్ ఎల్‌సీఎం, ప్రాఫిట్ అండ్ లాస్, సింపుల్ అండ్ కాంపౌండ్ ఇంట్రెస్ట్, ప్రాబ్లమ్ ఆన్ ఏజెస్, వర్క్ అండ్ టైమ్, స్పీడ్ డిస్టెన్స్ అండ్ టైమ్, ప్రాబబిలిటీ, మెన్సురేషన్, పెర్ముటేషన్ అండ్ కాంబినేషన్, యావరేజ్, రేషియో అండ్ ప్రపోర్షన్, పార్టనర్‌షిప్, ప్రాబ్లమ్స్ ఆన్ బోట్స్ అండ్ స్ట్రీమ్, ప్రాబ్లమ్స్ ఆన్ ట్రైన్స్, మిక్చర్ అండ్ ఎలిగేషన్, పైప్స్ అండ్ సిస్టర్న్స్ మొదలైన అంశాల నుంచి ప్రశ్నలు ఇస్తారు.

జనరల్ అవేర్‌నెస్: బ్యాంకింగ్ అండ్ ఇన్సూరెన్స్ అవేర్‌నెస్, ఫైనాన్షియల్ అవేర్‌నెస్, గవర్నమెంట్ స్కీమ్స్ అండ్ పాలసీస్, కరెంట్ అఫైర్స్, స్టాటిక్ అవేర్‌నెస్ నుంచి ప్రశ్నలు ఉంటాయి.

కంప్యూటర్ అవేర్‌నెస్: హిస్టరీ అండ్ జనరేషన్ ఆఫ్ కంప్యూటర్స్, ఇంట్రడక్షన్ టు కంప్యూటర్ ఆర్గనైజేషన్, కంప్యూటర్ మెమరీ, కంప్యూటర్ హార్డ్‌వేర్ అండ్ ఐ/ఓ డివైజెస్, కంప్యూటర్ సాఫ్ట్‌వేర్, కంప్యూటర్ లాంగ్వేజెస్, ఆపరేటింగ్ సిస్టమ్, కంప్యూటర్ నెట్‌వర్క్, ఇంటర్నెట్, ఎంఎస్-ఆఫీస్ షూట్ అండ్ షార్ట్‌కట్ కీస్, బేసిక్స్ ఆఫ్ డీబీఎంఎస్, నంబర్ సిస్టమ్ అండ్ కన్వర్షన్స్, కంప్యూటర్ అండ్ నెట్‌వర్క్ సెక్యూరిటీ అంశాల నుంచి ప్రశ్నలు ఇస్తారు.

ఫేజ్-1లో భాగమైన రాత పరీక్షలో చూపిన ప్రతిభ ఆధారంగా అభ్యర్థులను 1:10 నిష్పత్తిలో ఫేజ్-2కు ఎంపికచేస్తారు. ఫేజ్-2లో కంప్యూటర్ స్కిల్ టెస్ట్ (కంప్యూటర్ డేటా ఎంట్రీ టెస్ట్) ఉంటుంది. ఈ పరీక్షలో డేటా ఎంట్రీలో అభ్యర్థి టైపింగ్ వేగాన్ని పరీక్షిస్తారు. కంప్యూటర్‌పైన ఇంగ్లిష్‌లో నిమిషానికి 35 పదాలను లేదా హిందీలో నిమిషానికి 30 టైప్ చేయగలగాలి. ఈ స్కిల్ టెస్ట్ అర్హత పరీక్ష మాత్రమే. దీంట్లో సాధించిన మార్కులను తుది ఎంపికలో పరిగణనలోకి తీసుకోరు. రాత పరీక్షలో సాధించిన మార్కులను మాత్రమే తుది ఎంపికకు లెక్కిస్తారు. సీబీటీలో సాధించిన ర్యాంకు, మెడికల్ ఫిట్‌నెస్, డాక్యుమెంట్స్ వెరిఫికేషన్ ఆధారంగా అభ్యర్థుల తుది ఎంపిక ఉంటుంది.

దరఖాస్తు ఫీజు రూ.700. ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులు, ఎక్స్-సర్వీస్‌మెన్, మహిళా అభ్యర్థులకు ఫీజు చెల్లింపు నుంచి మినహాయింపు ఉంటుంది.

గుర్తుంచుకోవాల్సినవి

✪ ఒకరు ఒక ఆన్‌లైన్ దరఖాస్తును మాత్రమే పంపాలి. ఒకటికంటే ఎక్కువ అప్లికేషన్లు పంపితే.. చివరిగా పంపిన దాన్ని మాత్రమే పరిగణనలోకి తీసుకుంటారు.

✪ పరీక్ష ఫలితాలను ఎన్‌టీఏ, ఈపీఎఫ్‌వో వెబ్‌సైట్లలో అందుబాటులో ఉంచుతారు. తాజా సమాచారం కోసం అభ్యర్థులు తరచూ వెబ్‌సైట్‌ను సందర్శిస్తుండాలి.

దరఖాస్తుకు చివరి తేదీ: 26.04.2023
వెబ్‌సైట్: https://www.epfindia.gov.in/